విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 13 మార్చి 2025 8 పేజీలు

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

150 పరీక్షా కేంద్రాలలో 17 నుంచి పరీక్షలు : పరీక్షల పరిశీలకులు పార్వతి, డీఈఓ రేణుక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17వ తేది నుంచి ప్రారంభంకానున్న పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పదవ తరగతి పరీక్షల పరిశీలకులు పి.పార్వతి, జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) సీవీ రేణుక తెలిపారు. గుంటూరులోని డీఈఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 17న ప్రారంభమయ్యే పది పరీక్షలు రంజాన్ పండుగ నేపథ్యంలో మార్చి 31 లేదా ఏప్రిల్ 1వ తేది వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా॥ : 6:22

సహారి : శుక్రవారం ఉ॥ 4:59

మహిళలు, యువతను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్రంలోని మహిళలు, యువతకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం వారిని మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ విమర్శించారు. పట్టణంలోని గాంధీనగర్‌లో గల సీపీఐ కార్యాలయంలో తెనాలి నియోజకవర్గ సమావేశం నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడపిల్లలకి నెలకి రూ.1500.ఆర్థిక సాయం చేస్తానని, నిరుద్యోగ యువతకి రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని గుర్తుచేశారు. అలాగే ప్రతి బీసీ మహిళకు రూ.15 వేలు ఇస్తామన్నారన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాబులు ఇవ్వకపోగా ఉన్న వలంటరీ జాబులను కూడా తీసేసిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు వలంటర్లకు రూ.10 వేలు ఇస్తానని మభ్యపెట్టారన్నారు. రైతులకు ముందస్తు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఆర్థిక సాయం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. గుంటూరు జిల్లాలో రైతుల ఆత్మహత్యలు పరంపర కొనసాగుతున్న ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుందని దుయ్యబట్టారు. రైతులు రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేసి, పంటకు గిట్టుబాటు ధర లేక కల్లాల్లో మిగతా 2 లో ...

సంపద సృష్టిలో స్త్రీల పాత్రే ఎక్కువ

మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.దుర్గా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రపంచంలో సమాజానికి అవసరమైన సంపద సృష్టిలో పురుషులు కన్నా స్త్రీల పాత్ర ఎక్కువ అని ప్రపంచ అధ్యయన మేధావులు చెప్తున్న సత్యాలను గమనిస్తే సమాజ ప్రగతిలో మన మహిళా ప్రాధాన్యత ఏమిటో అర్థం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.దుర్గా కోటేశ్వరరావు మిగతా 2 లో ...

15న శ్రీనివాస కళ్యాణోత్సవం

సీఎం చంద్రబాబునాయుడు హాజరు

విజయవంతం చేయాలి

టీటీడీ కార్యనిర్వహణ అధికారి శ్యామలరావు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శ్రీనివాస కళ్యాణోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు పాల్గొంటున్నందున అధికారులు వారికి అప్పచెప్పిన విధులు సక్రమంగా నిర్వర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీటీడీ కార్యనిర్వహణ అధికారి జే.శ్యామల రావు అన్నారు. తుళ్ళూరు మండలం వెంకటపాలెం లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదిన నిర్వహించే శ్రీనివాస కళ్యాణోత్సవం కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో బుధవారం టీటీడీ కార్యనిర్వహణ అధికారి శ్యామల రావు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ మిగతా 2 లో ...

పీ4లో అభిప్రాయాలు స్వీకరించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పీ4 కార్యక్రమంపై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో అభిప్రాయాలు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ సూచించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, కలెక్టర్ల సదస్సు, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, మిగతా 2 లో ...

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రెవెన్యూ సమస్యలు పరిష్కారించాలని, రీ సర్వే, గ్రామ, వార్డు సచివాలయాల సేవలు, మీ భూమి, ముటేషన్స్, కోర్టు కేసుల పరిష్కారం తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్ డీకె. బాలాజీ సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, కె.ఆర్ ఆర్‌సి ఎస్‌డిసి శ్రీదేవి కలిసి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకె. బాలాజీ మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 150 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో గుంటూరు డివిజన్ పరిధిలో 96, తెనాలి డివిజన్ పరిధిలో 54 కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 29449(బాలురు-15382, బాలికలు-14067) మంది, ఒకసారి తప్పిన విద్యార్థులు 961(బాలురు-648, బాలికలు-313) మంది మొత్తం 30410 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరితో పాటు అపోన్ విద్యార్థులు 1133 మంది ఇదే టైమ్ టేబుల్ ప్రకారం పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. 150 పరీక్షా కేంద్రాలలోనే వీరికి కూడా 20 కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో ఆరు పరీక్షా కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, వీటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. గంట ముందు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్‌లు-150 మంది, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌లు-150 రూట్ ఆఫీసర్‌లు-15, అసిస్టెంట్ రూట్ ఆఫీసర్‌లు-15, ఇన్‌విజిలేటర్‌లు-1725 మంది విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థి తమ హాల్ టికెట్‌ను బస్సులో కండక్టర్‌కు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. పరీక్షా తేదికి ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు సంబంధించి సమస్యలు, ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు 99513 97109, 90523 43447 నెంబర్లలో సంప్రదించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె.వెంకటరెడ్డి, డీసీడీబీ సెక్రటరీ తిరుమలేష్, ఉర్దూ డీఐ ఎండీ ఖాశిం, డీఈఓ కార్యాలయ సిబ్బంది రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, యువతను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం

తగలబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతుకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.11,781లు ప్రకటించడం దారుణమని అన్నారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర క్వింటాకు రూ.25 వేలు పెంచాలని సీపీఐ, రైతు సంఘంగా డిమాండ్ చేస్తూ అనేక మార్లు ధర్నాలు చేశామని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్న సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజలు రోడ్డుపైకి వచ్చి నిరంకుశ ప్రభుత్వ పాలనను నిలదీస్తారని హెచ్చరించారు. అర్హులైన నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇచ్చి, ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తానని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుంచి తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యాలయంలో ఇళ్ల స్థలాలకై అర్జీలు రాయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాసిన అర్జీలను ఈ నెల 22వ తేదీన రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అధికారులకు అర్జీలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తెనాలి పట్టణ, నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరూ పాల్గొని అర్జీలు రాయించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టిలో స్త్రీల పాత్రే ఎక్కువ

ఉద్భోదించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకొని మైలవరం మండల పరిధిలో పోరాట నగర్, కనిమెర్ల తండా నాగులూరు తండా, వెదురుబీడెం తండాలలో బుధవారం స్థానిక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన సిహెచ్.దుర్గా కోటేశ్వరరావు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. పురుషులతో సమానంగా వేతనం ఇవ్వాలని, పని గంటలు తగ్గించాలని, అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 1857 మార్చి 8న యువతులు తొలి పోరాట అడుగులు వేయగా వారి పై అమానుషంగా జరిగిన కాల్పులలో 146 మంది ప్రాణాలోదారని ఆనాటి సంఘటనలను గుర్తు చేశారు. ఆనాటి వీరనారీమణులు నేటి మహిళ ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచి, మహిళల అభ్యుదయానికి సాధికారిత తదితర విజయాలు, విశ్వాసాలకు కాంతి కిరణాల్లో నిలిచాయని దుర్గా కోటేశ్వరరావు వక్కాణించారు. ఆ మేల్కోపుతోనే భూపోరాటలాంటి బ్రతుకు పోరాటలలో మహిళల నడుంబిగించి సాధించుకుంటున్నామని వివరించారు. పేద మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బ్యానర్లు, మహిళా సమాఖ్య జెండాలను చేతబట్టి పెద్దపెట్టు నినాదాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక మహిళా సమాఖ్య నాయకురాలు మూర్త లక్ష్మీ, కారుమూరి వజ్రమ్మ, భూక్యా శాంతి, భుక్యా ధర్మి, అజ్మీర హుస్నా, ఎల్.కాళి, తదితరులు నాయకత్వం వహించగా, స్థానిక సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సందిపాము నాగేశు, ఆనందబాబు, ఎల్.కొండ, ఆజ్మీర దోసి తదితరులు సహకరించారు.

రమణకు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ: అమరజీవి కామ్రేడ్ తమ్మిన పోతరాజు అల్లుడు ఎన్వి రమణకు శ్రద్ధాంజలి ఘటించారు. విజయవాడ వన్‌టౌన్‌లోని రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా సమితి కార్యదర్శి దోనేపూడి శంకర్ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, దళిత హక్కుల పోరాట సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టిరాయప్ప, సీనియర్ కమ్యూనిస్టు నాయకుల సాని కొమ్ము వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు జాన్సన్ బాబు, ఎం. సాయి కుమార్, బాయన శేఖర్ బాబు, తమ్మిన పోతరాజు కుటుంబ సభ్యులు, తమ్మిన శివకుమార్, తమ్మిన విజయ్, తమ్మిన రామలక్ష్మి, తమ్మిన లక్ష్మి, తమ్మిన మాలతి, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

15న శ్రీనివాస కళ్యాణోత్సవం

ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొంటున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వేదిక నందు భక్తులు కూర్చొని కళ్యాణోత్సవాన్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాజధాని అమరావతి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్న దృష్ట్యా ఏర్పాట్లు ఆ మేరకు చేపట్టాల్సి వుందన్నారు. శానిటేషన్, టాయిలెట్ల వంటి ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలన్నారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఫుడ్ ప్యాకెట్లను గ్యాలరీలలోనే అందించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేసి సజావుగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను కోరారు. కలెక్టర్ నాగలక్ష్మీ అధికారులతో సమీక్షిస్తూ శ్రీనివాస కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు డ్యూటీలు కేటాయించడం జరిగిందన్నారు. వారికి కేటాయించిన డ్యూటీలు టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాధ్, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్ ప్రసాద్ డిఎస్ఓ కోమలి పద్మ, డియంఅండ్‌హెచ్‌ఓ డా.విజయ లక్ష్మీ, టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఆర్డీఓ శ్రీనివాస రావు, టీటీడీ పీఆర్ఓ రవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పీ4లో అభిప్రాయాలు స్వీకరించాలి

పీ4 సర్వే, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ నాగలక్ష్మీ, కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి పాల్గొన్నారు. పాజిటీవ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో వివిధ శాఖల ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాల మేరకు సంబంధిత ఉద్యోగుల పనితీరు మెరుగుపర్చు కునేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి అధికారు లతో మాట్లాడుతూ కలెక్టర్ల సదస్సుకు సంబంధించి అన్ని శాఖలు రాష్ట్ర స్థాయి కార్యాలయం జారీ చేసిన ఫార్మెట్ లో వివరాలను సిద్ధం చేయాలన్నారు. సచివాలయాల పరిధిలో జరుగుతున్న ప్రజ లు, దాతలు, ప్రభుత్వం, భాగస్వా మ్యం (పీ4) సర్వే వేగవంతం చేసి సత్వరమే పూర్తి అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులతో కలిసి ప్రజలు, దాతలు, ప్రభుత్వం, భాగస్వామ్యం (పీ4) కార్యక్రమంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన ప్రచార పోస్టర్ లను ఆవిష్కరించారు. అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యదిక ప్రాధాన్యతనిస్తోందని, ప్రజల నుండి అందే అర్జీలను నాణ్యతా ప్రమాణాలు విధిగా పాటించి సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లాలో మొత్తం 8091 అర్జీలు అందగా 1248 అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయని, మచిలీపట్నంలో 300, గుడివాడలో 273, ఉయ్యూరు డివిజన్‌లో 675 అర్జీలు ఉన్నాయన్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని, నిర్ణీత గడువు దాటే చివరి నిమిషం వరకు ఆగకుండా సమయం కేటాయిం చి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల న్నారు. అర్జీలు వచ్చినపుడు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబందిత అర్జీదారులకు ఎంఆర్స్‌మెంట్ నేరుగా గాని, పోస్టు ద్వారాగాని చేరవేయాలని, పరిష్కరించి ముగించిన అర్జీలను కలెక్టర్, ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో ఆడిట్ చేయడం జరుగుతుందని, అర్జీదారులకు ఎండార్స్మెంట్ అందచేయడం లేదని ఇకపై అలా చేయరాదని స్పష్టం చేశారు. ఆడిట్లో తప్పుడు ఎండార్స్మెంట్ ఇచ్చినట్లు తేలితే సంబందిత అధికారులను వివరాలు కోరడం జరుగుతుంద న్నారు. అర్జీని పూర్తిస్థాయిలో పని పూర్తి అయితేనే పరిష్కరించినట్లుగా అర్జీని ముగించాలన్నారు. ఆన్లైన్‌లో యుఎస్ఆర్ నంబర్ వచ్చినపుడే కౌంటర్ ఫైలు దాఖలు చేసినట్లుగా పరిగణించాలని స్పష్టం చేశారు.

జయరాజ్ ఆకాల మరణం బాధాకరం

విశాలాంధ్ర-విజయవాడ : రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన న్యాయవాది కోట జయరాజు ఆకాల మరణం బాధకర మని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, కృష్ణాజిల్లా మధ్యవర్తిత్వ కేంద్ర తొలి సభ్యుడు వేముల హజర గుప్తా అన్నారు. బుధవారం విజయవాడలోని సివిల్ కోర్టు ప్రాంగణంలో లోక్ ఆదాలత్ భవనంలో జయరాజు సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు హజరత్తయ్య గుప్తా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట జయరాజు ఆజాత శత్రువువని, మధ్యవర్తిత్వ కేంద్రంలో దాదాపు 15 ఏళ్ల క్రితం తొలి బ్యాచ్‌లో నియమితులైయ్యారని చెప్పారు. కొన్ని పరిస్థితుల్లో కొనసాగకుండా గత మాసంలో తిరిగి సభ్యుడిగా శిక్షణ తరగతుల్లో పాల్గొని అందరివాడు జయరాజ్ మరణం బాధకరమన్నారు. ఈ సభలో సభ్యులు రాజారత్నం, జయప్రద,ఝున్సీరాణి, శేఖర్, పద్మజ, అనిత, పద్మావతి, ప్రసంగించారు. సరోజీని, గంగాజ్యోతి, నాగమల్లేశ్వరరావు, రాంబాబు, కవిత, దుర్గ, శ్యాం, రమాదేవి తదితరులు పాల్గొని చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులుర్పించారు. జయరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధన చేశారు.

IN THE COURT OF THE MACT (II ADDL.DISTRICT JUDGE) AT :KHAMMAM
MATOP NO 3/2025
Between:
Guguloth Sateesh ....Claim Petitioner
And
G.Veerabhadram @ Veerabhdraiah And anothers .... Respondents
TO
Respondent no 1, 2
1) G.Veerabhadram @Veerabhadraiah, S/o. Venkata Narayana, Age: Adult, Occ: Driver of Lorry R/o.C/o.Thunam Krishna, S/o.Pothuraju, R/o.H.No.38-66, Deevara Bazar, Nandigama, Anasagaram, Nandigama Mandal, N.T.R District, Andhra Pradesh State 521185
2) Thunam Krishna, S/o. Pothuraju, Age: Adult, Occ: Owner of TATA Lorry R/o.H.No.38-66, Deevara Bazar, Nandigama, Anasagaram, Nandigama Mandal, N.T.R District, Andhra Pradesh State 521185
NOTICE
Take Notice that the above named claim petitioner have filed the above O.P. against the respondents claiming compensation. the above case is stands posted to **17-03-2025** for your appearance. Therefore, you are here by directed to appear before the Hon'ble court on**17-03-2025** at about **10.30 A.M** in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.
//By order of the court //
DEVULAPALLI ALEKHYA
ADVOCATE M.Sc. LL.B.
Khammam, cell : 70366 53292

IN THE COURT OF THE MACT (II ADDL.DISTRICT JUDGE) AT :KHAMMAM
MATOP NO 483/2024
Between:
Guguloth Chinna ....Claim Petitioner
And
G.Veerabhadram @ Veerabhdraiah And anothers .... Respondents
TO
Respondent no 1, 2
1) G.Veerabhadram @Veerabhadraiah, S/o. Venkata Narayana, Age: Adult, Occ: Driver of TATA Lorry R/o.C/o.Thunam Krishna, S/o.Pothuraju, R/o.H.No.38-66, Deevara Bazar, Nandigama, Anasagaram, Nandigama Mandal, N.T.R District, Andhra Pradesh State 521185
2) Thunam Krishna, S/o. Pothuraju, Age: Adult, Occ: Owner of TATA Lorry R/o.H.No.38-66, Deevara Bazar, Nandigama, Anasagaram, Nandigama Mandal, N.T.R District, Andhra Pradesh State 521185
NOTICE
Take Notice that the above named claim petitioner have filed the above O.P. against the respondents claiming compensation. the above case is stands posted to **17-03-2025** for your appearance. Therefore, you are here by directed to appear before the Hon'ble court on**17-03-2025** at about **10.30 A.M** in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.
//By order of the court //
DEVULAPALLI ALEKHYA
ADVOCATE M.Sc. LL.B.
Khammam, cell : 70366 53292

మండల ప్రముఖుని కన్నుమూత

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల ప్రముఖుడు, కెనరా బ్యాంకు రిటైర్డ్ బ్రాంచి మేనేజర్ బట్టగాని కమలాకరరావు మంగళవారం రాత్రి కన్నుమూశారు. మండలంలోని తాతకుంట్ల శివారు మిట్టగూడెం గ్రామానికి చెందిన ఆయన విస్సన్నపేట, తెల్లదేవరపల్లి, నరసాపురం తదితర కెనరా బ్యాంకు శాఖల్లో పనిచేసి, స్థానికంగా గుర్తింపు పొందారు. పదవీ విరమణ అనంతరం బట్టగాని శాంతకుమారి మెమోరియల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, గత ఏడాది బీఎస్పీ పార్టీలో చేరి చురుకైన నేతగా పేరు పొందారు. కమలాకర రావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మరణ సమాచారం తెలుసుకున్న పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, కెనరా బ్యాంకు ఉద్యోగులు ఆయన మృతదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు.

'పొలం పిలుస్తోంది' సద్వినియోగం చేసుకోండి : ఏఓ

విశాలాంధ్ర-పెడన: పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ దారులు రైతులు సద్వినియోగం చేసుకో వాలని వ్యవ సాయ శాఖ అధికారిణి నూరున్నిసా పిలుపునిచ్చింది. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఉరివి, కొప్పల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి పొలం పిలుస్తోంది కార్యక్రమం పై అవగాహన కల్పించారు.

అసత్య ఆరోపణలు ఊరుకోం : పేరం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తనపై అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తిపై 100 కోట్ల పరువు నష్టం దావా వేస్తున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు.బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పార్టీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తూ ఉండగా అక్కడ షేక్ బాబు అనే వ్యక్తి తనపై అసత్య అరోపణలు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తూ 100 కోట్ల తెలంగాణ హైకోర్టులో పరువు నష్టం దావా వేస్తున్నా అన్నారు. తనపై ఇంతవరకు రాష్ట్రంలో ఏ పోలీస్ స్టేషన్లో ఒక కేసు కూడా లేదని అలాంటి నాపై నీలాప నిందలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రమేష్ కుమార్,ఏపీ కార్యదర్శి గోపి, కృష్ణా జిల్లా అధ్యక్షులు,ఎస్.కె సందీప్,అధికార ప్రతినిధి మల్లాది ప్రసాద్, తుమ్మల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నిర్బంధాలు, అక్రమ కేసులు : సాయిరాం

విశాలాంధ్ర-గన్నవరం : విద్యార్థుల పరీక్షల సమయంలో పోరుబాటల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న జగన్ విమర్శించారు. బుధవారం గన్నవరం పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం లో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సాయిరాం మాట్లాడుతూ వైసీపీ నాయకులకు దమ్ము,ధైర్యం ఉంటే బకాయిలు ఎందుకుపెట్టావ్ అని జగన్ ను అడగండి అని ప్రశ్నించారు. ఎంతో మంది యువత భవిష్యత్తును నాశనం చేశారు. ఎంతో మంది పెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రంలోకి పెట్టుబడులు రాకుండా తరిమేసి గత 5 సంవత్సరాలు యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన దుర్మార్గ ప్రభుత్వం అన్నారు.

ఐఎంఎఫ్ఎల్ డిపో నూతన కమిటీ

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్రప్రదేశ్ బ్రేవరేజ్ కార్పొరేషన్‌లోని ఐఎంఎఫ్ఎల్ గొల్లపూడి డిపో నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఐఎంఎఫ్ఎల్ డిపోలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు దిగుమతి కూలి రేట్లు పెంపుదల చేయాల్సి ఉందన్నారు. ప్రషభుత్వం మారినప్పటి నుంచి అనేక పాత బ్రాండ్లు తిరిగి రావడంతో పని భారం పెరిగిందని, గత ప్రభుత్వం హమాలీల పట్ల నిర్లక్ష్యం వహించి తక్కువ కూలికి పని చేయించిందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం పాలసీని కొత్త టెండర్లు పిలిచి అమ్మకాలు సాగిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ప్రమాద బీమాతోపాటు వైద్య బీమాను కల్పించాలని, పైపెచ్చు గోడౌన్లలో సీసాలు పగిలి అప్పుడప్పుడు కార్మికులకు కాళ్లు చేతులు తెగి అంగవైకల్యం ఏర్పడుతోందన్నారు. వారికి వైద్య బీమా తప్పనిసరిగా చేయాల్సి ఉందని, పండుగ బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏకరూప దుస్తులు, షూలు ఇవ్వని డిపోలలో వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు కె.పవన్, ఉపాధ్యక్షులు కె.రవి, ప్రధాన కార్యదర్శి జి.సంతు, కోశాధికారి కె.అనిల్, కమిటీ సభ్యులు పి.నరేందర్, నాని, కె.సురేశ్, యుగంధర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కేవీకేలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల యందు బుధవారం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. డి సుధారాణి ఆధ్వర్యంలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం సహా పరిశోధన సంచాలకుల ఇన్చార్జి డా. వి. శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విస్తరణ సహా సంచాలకులు డా. వి. విశాలాక్షి పాల్గొని ప్రసంగిస్తూ 2024-25 సంవత్సరంలో కృషి విజ్ఞాన కేంద్రం చేపట్టినా క్షేత్ర పరిశీలనలు, విస్తరణ కార్యక్రమాలు, ప్రథమ శ్రేణి ప్రదర్శనలు, శిక్షణ వాటి ఫలితాలును రైతులకు శాస్త్రవేత్తలకు వ్యవసాయ శాఖ వాళ్లకు వివరణ ఇచ్చారు. ఈ శాస్త్రీయ సలహా మండలి సమావేశం సందర్భంగా కేవికే తరుపున రెండు కరపత్రాలు (ఆయిల్ పల్మ్, మినుము) ముఖ్య అతిథులు చేతులమీదుగా విడుదల చేశారు . కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ వై వి ఎస్ మనోహర్, జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతి, ఆత్మ డైరెక్టర్ యూ నరసింహారావు, జిల్లా వనరుల కేంద్రం తరుపున కె. జ్యోతి రమణి ప్రధాన శాస్త్రవేత్తలు డా వి. సత్యాప్రియా లలిత, డా. కె. నాగేంద్రరావు, కేవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

పసుపు కొట్టిన మహిళలు

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా బుధవారం అర్ధరాత్రికి నిర్వహించే కళ్యాణం సందర్భంగా ఉదయంమహిళలు పసుపు కొట్టి పంపిణీ చేసినకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

ప్రజల భాగస్వామ్యంపి-4తోనే ప్రతి ఇంటికి అభివృద్ధి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో కొనసాగుతున్న పి-4 సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో జే. విమాదేవి బుధవారం పరిశీలించారు. పేద వర్గాలలో అట్టడుగు ఉండే 20 శాతం మంది పేదలను గుర్తించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సర్వేకి ప్రతి ఒక్కరూ సహకరించి చేయూతనివ్వాలనిఆమె కోరారు. సర్వేలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు, పంచాయితీగ్రేడ్-1 కార్యదర్శి కే పుష్ప నాదం పాల్గొన్నారు. అలాగే పెడసనగల్లు, భట్ల పెనుమర్రు గ్రామాలలో జరిగే సర్వే ను ఎంపీడీవో విమాదేవి పరిశీలించారు.

వివాహ శోభకు మెబాజ్ కొత్త కలెక్షన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ ఎథ్నిక్ ఫ్యాషన్, విలాసవంతమైన డిజైనర్ వెడ్డింగ్ వేర్ బ్రాండ్ మెబాజ్ వివాహ శోభను యూ ఆర్ ది ఆకేషన్ పేరుతో ఆవిష్కరించింది. విజయవాడ బందరురోడ్డులోని మెబాజ్‌లో వివాహ వస్త్ర సంకలనాన్ని నటీనటుడు వర్షిణి, ప్రీతి సుందర్, జగదీష్‌లు అద్భుతంగా తయారు చేసిన వధువుల వస్త్రాలను సందర్శించారు. లహంగాలు, రాజసమైన షేర్‌వానీలు, వివాహ దుస్తులతో కూడిన ఈ కలెక్షన్ మెబాజ్‌లో మెరుపులు పండించింది. ఈ సందర్భంగా మెబాజ్ ప్రతినిధులు సునీల్ నెక్కంటి, సింధు నెక్కంటి మాట్లాడుతూ యూ ఆర్ దీ ఆకేషన్ కేవలం ఓ కలెక్షన్ మాత్రమే కాదని, ఇది భారతీయ వివాహాల కోసం ప్రత్యేంగా రూపొందించిందన్నారు. తమ కళాకారులు ప్రతిబింబించే విధంగా ఈ డిజైన్లను ప్రేమతో రూపొందించారన్నారు.

చెవిటికల్లులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కంచికచర్ల: చెవిటికల్లులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి, రబీ సీజన్ పంట నమోదు కు సంబంధించి ముసాయిదా జాబితా సచివాలయం లొ సామాజిక తనిఖీ నిమిత్తం నోటీసు బోర్డు లొ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గాప్రసాద్ పాల్గొనడం జరిగింది.

GOVERNMENT OF ANDHRA PRADESH
GUDIVADA MUNICIPALITY
'e' Procurement Notice

ROC. No.1505/2024/E1, Dt: 11-03-2025

Name of the Works : Supply of Alumino Ferric (Alum), Conservative Articles, Conservancy materials, M.C. Oil etc., & RCC Culvert in 2nd ward in Gudivada Municipality.

Total No of Works :- 5 No's
Total Estimate Amount Value :- Rs. 30.57 Lakhs/-
Bid Document Download start Date : 13-03-2025 at 4.00 PM.
Last Date / Time of Receipt of Tender :- 20-03-2025 & 26-03-2025 at 3.00 PM

Name of the Address :
Municipal Commissioner, Gudivada Municipality.
PIN CODE No. 521 301
Phone No : 9849905821, Mobile No : 9849907219
Further Details can be seen @ 'e' Procurement Market Place.
www.apeprocurement.gov.in

Commissioner
Guduvada Municipality

గ్రామ పంచాయతీ కార్యాలయము - కునికినపాడు
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.03/2025 తేది : 10-03-2025

యన్.టి.ఆర్. జిల్లా, కంచికచర్ల మండలం, కునికినపాడు గ్రామపంచాయతీ 2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్టు పద్ధతిపై - 3 (ముగ్గురు వ్యక్తులు సేవలు వినియోగించుకొనుటకు) (3 ముగ్గురు వ్యక్తుల సప్లయి కోరుచూ ది. 15-03-2025వ తేదీ ఉదయం 11గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం	టెండరు వివరములు	టెండరు కాలము	ధరావత్తు
1	గ్రామ పంచాయతీ ఏరియాలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు-1 (ఒక్కరు) వ్యక్తుల సేవలు	ది.1-4-2025 నుండి ది.31-03-2026 (ఒక సంవత్సర కాలము)	రు.1000/-
2.	గ్రామ పంచాయతీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తి సేవలు.	డిటో	
3.	గ్రామపంచాయతీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తి సేవలు	డిటో	

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లింపులు జరుపబడును.

బందారుపల్లి సత్యనారాయణ
సర్పంచ్, కునికినపాడు

గొర్రెపాటి సోమరాజు
కార్యదర్శి, కునికినపాడు

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కొత్తలైన్లు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ కొత్తలైన్లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా డివిజన్ లోని సమస్యలను తెలుసుకునేందుకు 13వ డివిజన్ కార్పొరేటర్ ముమ్మినేని ప్రసాద్‌తో కలిసి పర్యటించారు. న్యూ ఆర్టీసీ కాలనీ, ఎలక్ట్రిసిటీ కాలనీ, తోటవారి వీధి, కోనేరు వారి వీధి, జెడి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణపువారి వీధి, తోటవారి వీధి, కృష్ణానగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ పైప్ లైన్లు పాతవి అయి ఉండటం వల్ల తరచుగా సమస్యలు తలెత్తడంతో కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని, పూర్తిగా పాడయిన ఏవి రామారావురోడ్డులో కొత్త రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో రెసిడెంట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, జోనల్ కమిషనర్ కె.షమ్మి, ఇన్‌చార్జి సీఎంవోహెచ్ డా.సురేష్‌బాబు, ఈఈ సామ్రాజ్యం, ఏఎంహెచ్‌వో గోపీనాయక్ పాల్గొన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో నీటి కొరత లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తుండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. స్థానిక వీఎంసీ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ నుంచి కమిషనర్ బుధవారం ఇంజనీరింగ్ సిబ్బందితో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లతో ఆయన మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన 77 చలివేంద్రాల్లో ఎలాంటి తాగునీటి కొరత ఉండకూడదని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ త్రాగునీరు నిత్యం ప్రజలకు అందేలా చూడాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సర్కిల్ పరిధిలో పర్యవేక్షిస్తూ తమ సర్కిల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలే కాకుండా ఇంకా అవసరమైన చోట ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు సర్కిల్-1 పరిధిలో 22, సర్కిల్-2 పరిధిలో 27, సర్కిల్-3 పరిధిలో 28, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చలివేంద్రాల నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పర్యవేక్షిస్తూ ఫ్లోటింగ్ జనాభా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్టాక్‌ను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉండాలని ఆదేశించారు.

అన్న క్యాంటీన్‌లో నాణ్యమైన భోజనం

విశాలాంధ్ర-నందిగామ :- పేద ప్రజలకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు అన్నారు బుధవారం స్థానిక రైతు బజార్ ఉన్న అన్న క్యాంటీన్ ను ఏ ఈ పని శ్రీనివాసరావు తో కలిసి ఆయన పరిశీలించారు పేదలకు అందిస్తున్న అల్పాహారం భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు అప్పటికే అల్పాహారం తీసుకుంటున్న వారిని నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్‌లో పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేసుకోవాలని మరుగు నీరు కూడా సక్రమంగా బయటకు వెళ్లేలా చూడాలని మిగిలిన వ్యర్థాలను నిల్వ చేయకుండా వెంటనే బయటకు పంపించే విధంగా చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.

ముత్యాలమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సౌమ్య.

విశాలాంధ్ర-కంచికచర్ల : కీసర గ్రామంలో బుధవారం గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పండితులు, పురోహితులు, అర్చకులు భక్తజనం బృందం మరియు కుటుంబ నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొని గ్రామం సుభిక్షంగా ఉండాలని రైతాంగం మరియు ప్రజానీకం సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, స్థానిక టిడిపి నాయకులు పరిటాల రాము, తదితరులు పాల్గొన్నారు.

థియేటర్లలో ఫైర్ సిబ్బంది తనిఖీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం కళామందిర్ థియేటర్, శైలజ థియేటర్ కాంప్లెక్స్, రాజ్ యువరాజ్ థియేటర్ కాంప్లెక్స్‌లో విఎంసి ఫైర్ సిబ్బంది ఆకస్మిక తనఖి నిర్వహించారు. ఫైర్ సేఫ్టీ సిస్టమ్స్ థియేటర్ వారితోనే ఆపరేట్ చేయించడమే కాకుండా థియేటర్‌లో అగ్నిమాపక నివారణ తీసుకున్న చర్యలను పరిశీలించారు. థియేటర్‌కి అగ్నిప్రమాద నివారణకు పనిచేయని వాటిని సత్వరమే పునరుద్ధరించి అగ్నిమాపక నివారణ చర్యలు కచ్చితంగా పాటించాలని థియేటర్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

రామలింగేశ్వరునికి ఓంకార వెండి హారతి బహుకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ బాలా త్రిపుర సుందరిసమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పమిడిముక్కలమండలం అగిని పర్రువాస్తవ్యులు వేమూరి(లేట్)కృష్ణమూర్తి, లక్ష్మీ నరసమ్మ దంపతుల కుమారుడు వేమూరి శ్రీహరి శ్రీనివాస్.దుర్గ (హైదరాబాద్) ఈ దంపతులు వెండి ఓంకార హారతిని 262 వార్షిక కల్యాణోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం బహుకరించారు. 64 వేల రూపాయల విలువ గలఆహారతినిదేవాలయ పాలకమండలి కార్యదర్శి భాగవతుల బాలకృష్ణ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు భాగవతుల సీతారామారావులకు తమ కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు అర్చకులు పెనుమూడి పూర్ణ చంద్రశేఖర శర్మ, సతీష్ కుమార్ శర్మ, ఉదయేశ్వర్(రాకేష్) లు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం సర్టిఫికెట్ కోర్స్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ. వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం మరియు చరిత్ర ,ఎకనామిక్స్ విభాగాల సంయుక్త నిర్వహణలో "భారత రాజ్యాంగం" అనే అంశంపై రెండు నెలలపాటు నిర్వహించడానికి ప్రారంభించబడిన సర్టిఫికెట్ కోర్సుపైబుధవారంవిద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక తరగతుల ద్వారా అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ మాధవి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ కోర్స్.లో సర్టిఫికెట్ కోర్స్ కన్వీనర్ గానున్నరాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎం సుందర రావు రాజ్యాంగ ఆవిర్భావ సభ, రాజ్యాంగ పరిషత్తు మరియు భారత రాజ్యాంగంలో రాజ్యాంగ ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, భారత పార్లమెంటు, స్టేట్ గవర్నమెంట్, న్యాయశాఖ,పౌరసత్వము, ఎన్నికలు,కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు, మొదలైన అంశాల పైన విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్ కోర్స్ కోఆర్డినేటర్స్ కెప్టెన్ ఆర్ వెంకయ్య మరియు జి సురేష్ బాబు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై ప్రత్యేక చర్యలు ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీలో చెత్త తొలగింపు కార్యక్రమానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికృష్ణ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే పనులను బుధవారం పంచాయతీ సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి ప్రారంభించారు. సిబ్బంది తోపుడుబండ్లతో తడి, పొడి చెత్త సేకరణ చేసి, చెత్తశుద్ధి ప్లాంటుకు తరలిస్తారని, ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

మారెమ్మ దేవాలయంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం పుట్రేల మారెమ్మ అమ్మవారి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయశాఖ అధికారులు బుధవారం చేపట్టారు. దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు వాలంటీర్ల ఆధ్వర్యంలో ఈ లెక్కింపు కొనసాగింది. హుండీ లెక్కింపు అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఉన్న దుకాణాల వేలం నిర్వహించి, ఈ మొత్తం ఆదాయం ఎంత వచ్చిందనే విషయాన్ని ప్రకటిస్తామని దేవాలయ కార్యనిర్వహణాధికారి వి.డి.డి.ప్రసాద్ తెలిపారు.

రామచంద్రపురం రోడ్డు నిర్మాణ చేపట్టాలి

విశాలాంధ్ర-ఎ కొండూరు : రామచంద్రాపురంలో రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టాలని సీపీఐ ఎ కొండూరు మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ నెల 13(గురువారం)వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారి విజయవాడ జగదల్ పూర్ జాతీయ రహదారి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమానికి సీపీఐ నాయకులు కార్యకర్తలతో విరివిగా పాల్గొని ముచ్చింతల తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నందిగామ:- వేసవిలో జిల్లాలో మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నందిగామ నియోజకవర్గం పరిధిలోని అంబర్‌పేట, అడవిరాములపాడు, పాత బెల్లంకొండవారిపాలెం, గండేపల్లి గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఆయన పరిశీలించారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే బాలకృష్ణ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పాల్గొన్నారు

పంట పొలాలకు నీళ్లు ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్ కు వినతి

కలెక్టర్ లక్ష్మీశా మంచినీటి ట్యాంకుల పరిశీలనకు నందిగామకు వచ్చిన సందర్భంలో పట్టణ శివారు అనాసగరం గ్రామ రైతులు కలెక్టర్ లక్ష్మీశాను పాత బెల్లంకొండ వారి పాలెం లో కలిసి వారి గోడు వెళ్ళబోసుకున్నారు. సుమారు 200 ఎకరాల పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నవాబుపేట చెరువు నుండి గతంలో నీళ్లు వచ్చేయని ప్రస్తుతానికి ఆ నీరు ఆగిపోయాయని అలాగే శనగపాడు కెనాల్ నుంచి కూడా నీరు వచ్చేదని ప్రస్తుతం అది రావటం లేదని దాని వలన పంట పొలాలు ఎండిపోయే దశకు వచ్చాయని తమ పంట పొలాలకు వెంటనే నీరు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే బాలకృష్ణ,నందిగామ తెదేపా పట్టణ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, మున్నేటి ఛానల్ అధ్యక్షులు చలమాల కృష్ణ,కౌన్సిలర్ వెంకటకృష్ణ, పెద్ద సంఖ్యలో రైతులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

ప్రేక్షకులను ఆకట్టుకున్న మోహిని భస్మాసుర

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవ అనుబంధంగా కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాంఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజైన బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్, ఉస్తాద్.బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చింతా రవి బాల కృష్ణ నృత్య దర్శకత్వంలో రూపొందించిన మోహిని భస్మాసుర నృత్య నాటకం ఆహుతులను అలరింపజేసింది. ఈ నృత్య నాటకం కథాంశం పండిత పామరులకు సైతం విధితమే. ఆయననృత్యదర్శకత్వంలో సాహసోపేతంగా బాలికలతో ఈ నృత్య నాటకాన్ని తీర్చిదిద్దగావారందరూ పాత్రోచితంగా తగుహావభావాలతో ప్రదర్శించి రక్తి కట్టించారు. ప్రముఖ గాయకులు సోమయాజుల శ్రీరామచంద్ర శర్మ (గీతా శర్మ), సోమయాజుల ఉషా మాధురి, మహంకాళి గాయత్రి ఆలపించిన అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు, క్షేత్రయ్య లాంటిలలితగీతాలు ఆలకించి ప్రేక్షకులను ఆనంద పరవశలను చేశారు అలాగే మొగలిచర్లనాగమణి భాగవతారిణిఆలపించిన పార్వతీ కల్యాణం హరికథ ప్రేక్షకులనుభక్తి లోకానికి తీసుకువెళ్లింది.

సంయుక్తకృషితోనే ప్లాస్టిక్ వాడకాన్ని అడ్డుకట్ట

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పర్యావరణం, ప్రజారోగ్యానికి భంగంగా పరిణమించిన నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని గుంటూరు నగరంలో జీఎంసీ ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది, ప్రజలు సంయుక్తంగా కృషి చేస్తేనే నిలువరించగలమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో ఐటీసీ మిషన్ సునేహరకల్, బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో గుంటూరు నగరపాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులకు ప్లాస్టిక్ నిషేధం, వ్యర్ధాల నిర్వహణ, హెూమ్ క్లస్టర్ కంపోస్ట్ తయారీ అంశాలపై బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను భూతంలా తయారైందని, ప్రజలందరీ భాగస్వామ్యం ద్వారానే నిషేధించగలమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యకమంలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం ప్రత్యేక అంశాన్ని ప్రాతిపదికగా మెగా పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెల ప్లాస్టిక్ నిషేదంపై కార్యకమాలు చేయాలని ఆదేశించిందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మెగా పారిశుధ్య పనుల నిర్వహణ, పర్యవేక్షణ కోసం 57 మంది ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ప్రజారోగ్య కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు, పర్యవేక్షణ అధికారులు తప్పు నిసరిగా క్షేత్ర స్థాయిలో ప్లాస్టిక్ నిషేధం, తడిపొడిగా వ్యర్ధాల విభజన, కంపోస్ట్ తయారీపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ స్టేట్ ప్రమోటింగ్ ఆఫీసర్ కృష్ణవీరవర్మ, స్వచ్ఛ భారత్ మిషన్ రిసోర్స్‌పర్సన్ సునంద, ఏఎన్‌యూ ఎన్విరాన్‌మెంట్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ బ్రహ్మాజీ, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, గ్రీన్ కోర్ జిల్లా భాధ్యులు తిరుపతిరెడ్డి, ఐటీసీ మిషన్ సునేహరకల్, బంగారు భవిష్యత్ నుంచి నారాయణ బృందం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి తిరుపతమ్మ చినతిరునాళ్ల

విశాలాంధ్ర - దాచేపల్లి : పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో చినతిరునాళ్ల ఈ నెల 14 నుంచి 18 వరకు జరుగుతుందని శ్రీ తిరుపతమ్మ మాలధారణ ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సైదులు, దాచేపల్లి మండల శాఖ అధ్యక్షుడు కొత్త రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగానే 14న అఖండజ్యోతి స్థాపన, 15న రథోత్సవం, 16న దివ్య ప్రభోత్సవం, 17న పసుపు కుంకుమ బండ్లు, 18న బోనాల సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

ఘనంగా శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-దాచేపల్లి: మండల కేంద్రమైన రొంపిచర్లలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయపూజార్లు బాబా వారిని ప్రత్యేకముగా, అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, పరిసర గ్రామస్థులు, భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి బాబా వారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.

వైద్య శిబిరాలను పరిశీలించిన కాంతారావు

విశాలాంధ్ర- యడ్లపాడు: పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ కాంతారావు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండలంలో ఈ నెల1వ తేదీ నుండి నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను బుధవారం పర్యవేక్షించారు. గాలికుంటు వ్యాధి , బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని యడ్లపాడు మండలంలోని జాలాది,ఉన్నవ ,యడ్లపాడు గ్రామాల్లో పరిశీలించారు. ఈనెల 30 వ తేదీ వరకు ఈ శిబిరాలలో రైతులు వైద్య సేవలు ఉంటాయని తెలిపారు. స్థానిక పశు వైద్య సహాయ సంచాలకులు రాధాకృష్ణయ్య, తిమ్మాపురం వైద్యాధికారి కలీషా బేగంలు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూలులో బుధవారం పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణవేణి వాటర్ ప్లాంట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్, మల్లెబోయిన తేజ, ట్రెజరీ సింహాద్రి, ఈసీ మెంబర్ పోలిశెట్టి విజయకుమార్‌లు పదవ తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు, స్కేల్స్, పరీక్షా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, బెల్లంకొండ వెంకట్, విద్యార్థులు పాల్గొన్నారు.

వినుకొండలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగురవేసి, కార్యాలయం లో కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున యువత, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాన గంధర్వుడు 'గరిమెళ్ల'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు జాతి పద కవితా వారసత్వ సంపదను అందించిన దీపధారి, గంధర్వుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ అని సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో అన్నమయ్య కీర్తనలకు స్వర కల్పన చేసిన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభ జరిగింది. గాయని యార్లగడ్డ లక్ష్మీ రాజేశ్వరి, మల్లేశ్వరరావు, పీఎస్ మూర్తి తదితరులు ఉన్నారు.

కాకతీయ కోపరేటివ్ బ్యాంక్ ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : కాకతీయ కోపరేటివ్ బ్యాంక్ దుగ్గిరాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దుగ్గిరాలలో స్టేట్ బ్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన కాకతీయ కోపరేటివ్ బ్యాంకును ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.తొలుత బ్యాంకు కార్యాలయంలో బ్యాంకు చైర్మన్ డివిఎల్ కాంతారావు,పాలకవర్గ సభ్యులు,సిబ్బంది ప్రత్యేక పూజలు జరిపారు. తదుపరి వచ్చిన అతిథులకు పుష్పగుచ్చాలను అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దుగ్గిరాల పసుపు వ్యాపారానికి ప్రసిద్ధి చెందిందని,అన్ని వనరులు ఉన్న ప్రాంతంలో యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో దుగ్గిరాలలో బ్యాంక్ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. గుంటూరు పార్లమెంటరీ టిడిపి జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పదకొండవ బ్రాంచ్ గా దుగ్గిరాలలో ఏర్పాటు చేయడం గర్వకారణం అని అన్నారు.బ్యాంక్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.చైర్మన్ కాంతారావు మాట్లాడుతూ ఖాతాదారులకు డిపాజిట్‌దారులకు ఎక్కువ వడ్డీ అందిస్తామని గృహ వాహనములకు రుణాలు అందిస్తామని తెలిపారు అనంతరం వచ్చిన అతిథులకు సాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ గ్రంధి చంద్రమౌళీశ్వరరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులురాలు కేసంనేని శ్రీఅనిత,వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు,తాడిబోయిన హరిప్రసాద్, చుండూరు ఉమామహేశ్వరరావు,వల్లూరు నరసింహారావు, పసుపులేటి రవి యాదవ్, మెగావత్ శంకర నాయక్, పర్వతనేని హర్ష,నాయుడు బాబురావు,నందిపాటి జోగారావు,నాయుడు సీతయ్య,నక్క చిరంజీవి,బ్యాంక్ సెక్రటరీ కే.ఝాన్సీ లక్ష్మి,జనరల్ మేనేజర్ వి. రవీంద్రనాథ్, పిఆర్ఓ సతీష్, మేనేజర్ బద్రీనాథ్,డైరెక్టర్లు కే.వాసుదేవ నాయుడు,షేక్ ఖలీల్,దావులూరు చక్రధర్ చౌదరి,సుబ్రమణ్య శాస్త్రి, బ్రహ్మాచార్యులు,పోతురాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

రెండు కేంద్రాల్లో సీబీఎస్ఈ పది పరీక్షలు

విశాలాంధ్ర - దాచేపల్లి : సీబీఎస్ఈకి సంబంధించిన పదో తరగతి పరీక్షలు గురజాల నియోజకవర్గంలో రెండు కేంద్రాల్లో జరుగుతున్నాయి. ఫిబ్రవరి 15న ప్రారంభమైన ఈ పరీక్షలు ఈ నెల 18 నాటికి ముగుస్తాయి. నడికూడి, తంగెడ, పిడుగురాళ్ళ, బ్రాహ్మణపల్లిలో నాలుగు సీబీఎస్ఈ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో దుర్గా పబ్లిక్ స్కూల్, భవ్య ఉన్నత పాఠశాల, ఏబీసీ స్కూల్, గీతిక స్కూల్స్‌లో 165 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. నడికూడిలోని దుర్గా పబ్లిక్ స్కూల్, బ్రాహ్మణపల్లి లోని గీతిక స్కూల్ లోని రెండు కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు దేశ వ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది విద్యార్థులు రాస్తున్నట్లు దుర్గా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బాచిమంచి మల్లికార్జున శాస్త్రి చెప్పారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘ పరిధిలోని యడ్ల లింగయ్య కాలనీలో బుధవారం కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగించుటకు కరపత్రాలను తెనాలి తహశీల్దార్ కోటంరాజు వెంకటగోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది తెలిపే సూచనలను ప్రజలు ఆచరించడం ద్వారా వ్యాధులకు గురికాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం మలేరియా సిబ్బంది ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ, దోమలు పెరుగుటకు అవకాశం ఉన్న మూలాలను తొలగించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులను అరికట్టవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుఎంటీ సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి, మలేరియా సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు, దాసరి శివ నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ షేక్ రషీద్, సయ్యద్ కరిముల్లా, రెవిన్యూ విఆర్ఓ కామేశ్వరరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బ్రూణ హత్యలకు పాల్పడితే చర్యలు

డిప్యూటి డిఎం హెచ్ఓ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ

విశాలాంధ్ర-తెనాలి : గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం సరియైన విధంగా అమలు చేయుట కోసం తెనాలి డివిజన్ స్థాయి సలహా సంఘ సమావేశం బుధవారం తెనాలి ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారతదేశంలో ఆడ బ్రూణ హత్యలను ఆపడానికి దేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని నిరోధించడానికి భారత ప్రభుత్వం 1994లో ఈ చట్టం తీసుకువచ్చిందని, గర్భం దాల్చిన తరువాత లింగ ఎంపికను నిషేధించడం, ప్రినేటల్ నిర్ధారణ ప్రక్రియలను నియంత్రించడం కోసం ఈ చట్టం ఉందన్నారు. గర్భస్థ శిశువు ఆడపిల్లని తెలియగానే అసోహతో బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని, ఆడైనా, మగైనా అందుకు కారణం తండ్రి అనేది గుర్తించాలని చెప్పారు. స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ పత్రం స్కానింగ్ ధరలు, హాస్పిటల్ ఫీజులు పట్టిక అందరికీ కనిపించే విధంగా పెట్టాలని, లింగ నిర్ధారణ జరపబోమని వెల్లడి చేయబోమని బోర్డులు ప్రదర్శించాలన్నారు. ఈ చట్టం అతిక్రమించిన వారికి చట్ట ప్రకారం శిక్షార్హులవుతారన్నారు. ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ హరిణి, డాక్టర్ సురేష్, డాక్టర్ వినీల్, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటి సెక్రటరీ ముమ్మనేని భానుమతి, నాళం శ్రీమన్నారాయణ, పెనుగొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు సత్కారం

విశాలాంధ్ర - దాచేపల్లి : విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారిగా వెంకటేశ్వరరావు తాజాగా విధుల్లో చేరారు. దాంతో బుధవారం పలువురు అధికారులు కలిసి ఆయనను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. వారిలో దాచేపల్లి ఏఏఓ సందీప్ కుమార్, జేఏఓ ఆశీర్వాదం తదితరులు ఉన్నారు.

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : గత తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్రం సహకారంతో ప్రారంభించి, జగన్ ప్రభుత్వం ఆగిపోయిన మంచినీటి పథకాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణకు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లాలోనే వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల, చిలకలూరిపేట సహా అనేక పట్టణప్రాంతాలు వాటి పూర్తి కోసం ఎదురు చూస్తున్నాయని, వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం అసెంబ్లీలో మున్సిపల్ వ్యవహారాలపై జరిగిన చర్చ సందర్భంగా ఈ విషయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కేంద్రమంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు సహకారంతో సీఎం చంద్రబాబు అమృత్ పథకం తీసుకుని వచ్చారన్నారు. ఆ పథకం కింద 8వేల 500 కోట్లు మంజూరయ్యాయని, కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం ఇస్తే ఆ పథకం పూర్తి అవుతుందని తెలిపారు. అలాంటిది కేంద్రం రూ.600కోట్లు ఇచ్చినా జగన్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వక ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వంలోనైనా వాటిని పూర్తి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అమృత్ పథకం ద్వారా మంచినీళ్లు ఇవ్వడంతో పాటు టిడ్కో ఇళ్లకు అలానే చేశారన్నారు. కనీసం 10 శాతం పనులు కూడా చేయకుండా పాడు పెట్టారని.. వాటికి మోక్షం కల్పించాలని కోరా రు. ఈ ప్రశ్నకు స్పందించిన మంత్రి నారాయణ టిడ్కో ఇల్లు, అమృత్‌స్కీమ్ పూర్తి చేస్తామని తెలిపారు.

వైకాపా పాలనలో అడుగుకో కీచకుడు మహిళలను వేధించాడు:

మహాభారతంలో ఒకడే కీచకుడు ఉంటే... వైకాపా పాలనలో మాత్రం రాష్ట్రంలో అడుగుకో కీచకుడు మహిళలను వేధించాడని, వారిపై నేరాల్లో రాష్ట్రాన్ని తలవంచుకునే పరిస్థితుల్లో నిలబెట్టారని ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఎక్కడ మహిళలు గౌరవం అందుకుంటారో అక్కడ దేవతలు కొలువుదీరతారని చంద్రబాబు నమ్మితే.. ఆ మాటకు అర్థం లేకుండా చేసిన వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. బుధవార ఈ మేరకు శాసనసభలో మహిళా సాధికారతపై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ అయిదేళ్ల వైకాపా పాలనలో మహిళలకు చేసిన అన్యాయాలపై నిప్పులు చెరిగారు. వినుకొండలో 70ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం జరిగితే వైకాపా కార్యకర్తలు చేశారని కేసునే తొక్కిపెట్టేశారని చర్యలు లేకపోతే భయం ఎక్కడ నుంచి వస్తుందని ప్రశ్నించారు. జగన్ తీరుతో మహిళలపై నేరాల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో నిలిచిందన్నారు. ఇప్పుడు చంద్రబాబు పాలనలో మళ్లీ మహిళలు ఊపిరి పీల్చుకుంటున్నారని. ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాల తో సాధికారితకు బాటలు వేసుకుంటున్నారని తెలిపారు. ఆమేరకు శాంతిభద్రతలు పూర్తిస్థాయి లో మెరుగు పరిచిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

27న చలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వినుకొండ : ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, దీనిని జయప్రదం చేయాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. డిపో ఆవరణలోని సంఘ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ సభ్యులు ఎం.రామసుబ్బయ్య, వి. ఆనందం మాట్లాడుతూ. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు లీవ్ ఎన్ క్యాష్మెంట్ నగదు ఇప్పటి వరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. హనుమయ్య, ఎస్.కే. సైదా, కే.మస్తాన్‌లు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు పీఎస్ఆర్ ఇన్ఫ్రా లో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీహరి హరసుత అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణానికి బుధవారం వేదమంత్రాల మధ్య శంకుస్థాపన జరిగింది. యజ్ఞులు, హోమాలు నిర్వహించారు. రెండు సంవత్సరాల కాలంలో రాతి అయ్యప్ప విగ్రహాన్ని పూర్తి చేయనున్నారు. అన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, పీఎస్ఆర్ ఇన్ఫ్రా ఎండీలు బి.శ్రీనివాసరావు, వడ్లమూడి రవి, పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో మంత్రి లోకేష్ పర్యటన

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 13, 14 తేదీల్లో మంగళగిరి, ఎర్రబాలెం గ్రామంలో పర్యటించనున్నారు. 13వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు వీజే కళాశాల వద్ద టీడీపీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీసన్ ఫ్లవర్ హ్యాండ్లూమ్స్‌ను ప్రారంభిస్తారు. అదే రోజు అర్ధరాత్రి 12 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో సతీ సమే తంగా పాల్గొంటారు. 14వ తేదీన ఎర్రబాలెంలో పునరుద్ధరించిన గోశాలను ప్రారంభిస్తారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య రథోత్సవంలో పాల్గొంటారు.

వినుకొండ వైసీపీలో వర్గ పోరు

విశాలాంధ్ర - వినుకొండ : వైసీపీ ఆవిర్భావ దినోత్సవం రోజున రెండుగా గ్రూపులుగా చీలిపోయి.. కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవం జరపగా అందుకు పోటీగా బొల్లాను వ్యతిరేకించే మరికొందరు ముఖ్య నేతలు సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ చుందూరి వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చుందూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కార్యకర్తలకు ఎవరు అండగా ఉంటారు వారే నాయకులు అవుతారని నాయకత్వానికి డబ్బు కాదని ఈ సందర్భంగా బొల్లా నుద్దేశించి విమర్శలు చేశారు. ఇప్పటికే బొల్లా నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్లిన వ్యతిరేక వర్గం ఆవిర్భావ దినోత్సవం రోజున పోటీ కార్యక్రమాన్ని నిర్వహించి వర్గపోరును బహిర్గతం చేసింది బొల్లా బ్రహ్మనాయుడు నిర్వహించే కార్యక్రమానికి మీరంతా దూరంగా ఉండటం తోపాటు వారే పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం వైసిపిలో వర్గ పోరు తీవ్ర స్థాయికి చేరిందని ఆ పార్టీలో దుమారం రేగుతుంది ఇంకా రానున్న రోజుల్లో బ్రహ్మనాయుడు కి వ్యతిరేకంగా మరికొందరు నేతలు కూడా చుందూరి వర్గంలో చేరి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తారన్న ప్రచారం కూడా ఊపు అందుకుంది. వైసీపీలో అంతర్గత పోరు తారాస్థాయికి చేరడంతో ఆ పార్టీ మనుగడ ప్రమాదకరంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనిపై అధిష్టానం కూడా దృష్టి సారించినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వినుకొండ :మాజీ ఎమ్మెల్యే బొల్లా అసమ్మతి వర్గం.. చుందూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో బుధవారం చెక్ పోస్ట్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహం వద్ద వేలాది మంది కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలిత మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైయస్సార్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు 15వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 2029 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అధికార పార్టీ నాయకులు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు. అధికార పార్టీ నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. చివరిగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుండూరి వెంకటేశ్వర్లు, నక్క నాగిరెడ్డి, గోనుగుంట్ల హనుమయ్య, న్యాయవాది చింతలచెరువు వెంకి రెడ్డి, బుచ్చయ్య చౌదరి, గుండాల స్వెనోము, పొట్లపల్లి అవినాష్ రెడ్డి, నరాల శెట్టి శ్రీనివాసరావు, ఐరామూర్తి, దగ్గుపాటి మూర్తయ్య, జక్కిరెడ్డి సుబ్బారెడ్డి, బాబు, పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర - వినుకొండ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర విజన్ లో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మరియు సిడిఎంఎ సూచనల మేరకు మార్చి మూడవ శనివారం (మార్చి 14)లోపు థీమ్ సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధం మరియు 120 మైక్రానుల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ నిషేధం గురించి బుధవారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ కే ఇస్మాయిల్ , శానిటరీ సెక్రెటరీలు, మేస్త్రిలు పారిశుధ్య సిబ్బంది పట్టణంలోని బార్ అసోసియేషన్, క్లాత్ మార్చంట్, మెడికల్స్, కిరాణా, హోటల్స్, మరియు ప్లాస్టిక్ హోల్సేల్ షాపుల అసోసియేషన్ ల ప్రెసిడెంట్ లకు సర్కులర్ ను ఇచ్చి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పట్టణ ప్రజలు సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడకుండా మరియు 120 మైక్రానుల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ నిషేధించడమైనది కావున జ్యూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులు ఉపయోగించాలని కోరారు. హోల్ సేల్ ప్లాస్టిక్ వ్యాపారస్తులకు ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్స్ మరియు బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్స్, జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్ వంటివి సమకూర్చుకోవాలని సూచించారు. క్యాన్సర్ కారకాలు, ఆహార పదార్థాలలో చేరి తీవ్ర అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలందరూ కూడా సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ మరియు 120 మైక్రాల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడకుండా పురపాలక సిబ్బందికి సహకరించాలని కోరారు.

నగర కమిషనర్ శ్రీనివాసులుకు సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులును బీఆర్ అకాడమీ, ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థులతో స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ దేవరపల్లి కొండలరావు (డీకే) మార్కెట్ సెంటర్‌లో ఉన్న ఆయన కార్యాలయం నందు కలసి శాలువాతో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ గుంటూరు ప్రజల అభివృద్ధిలో ప్రభుత్వ పరమైన కార్యక్రమాలను నిర్వహించడం కమిషనర్‌గా నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డీకే, బీఆర్ అకాడమీ, ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు నన్ను సత్కరించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ అకాడమీ స్టేట్ కో-ఆర్డినేటర్ కర్రి కిషోర్‌బాబు, ఏఎన్‌యూ ఫ్యాకల్టీ ఆఫ్ లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్, రావి భువనేశ్వరి, కిషోర్‌బాబు, సూరిబాబు, రాజారావు, రమేష్, ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.149/2022/ఎ2 తేది: 11-03-2025

బహిరంగ వేలం నోటీసు

చిలకలూరిపేట పురపాలక సంఘమునకు సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ ప్రకాశం బిల్డింగ్-2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.18, 19 మరియు 22, 25 (జనరల్ కేటగిరీ), శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 15 (జనరల్ కేటగిరి), IDSMT-B BLOCK-1 (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ దక్షిణం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 16 మరియు 18 (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ ఉత్తరం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.4, 7, 9, 10,11 మరియు 12 (జనరల్ కేటగిరి), శ్రీ వడ్డే నాగేశ్వరరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.1 మరియు 8 (జనరల్ కేటగిరి), శ్రీ సోమేపల్లి సాంబయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.6 (D) (జనరల్ కేటగిరి) శ్రీ బింగి రామూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.1,2,7,8 మరియు 9 (SC కేటగిరి) 11 (ST కేటగిరి) 10 మరియు 12 (జనరల్ కేటగిరి), శ్రీ కాసు వెంగళరెడ్డి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూము నెం.6లకు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును.

కావున సదరు షాపురూములను స్వాధీనం చేసిన నాటినుండి 3 సంవత్సరాల వరకు గుత్తహక్కులను కల్పించుటకు గాను ది. 18-03-2025 తేదీ అనగా మంగళవారం ఉదయం 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమీషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని షాపురూముల టెండర్ కమ్ బహిరంగ వేలంపాటలు నిర్వహించబడును.

గమనిక: మిగిలిన వివరములు కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

కమీషనరు
చిలకలూరిపేట పురపాలకసంఘం

అర్హులకు నివేశన స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర -పెదకూరపాడు: ఎన్నికల హామీలలోభాగంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా అర్హత కలిగిన నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేద కూలీలతో ప్రదర్శన నిర్వహించి అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అర్జీలతో పాటు వినతి పత్రాన్ని తహసీల్దార్ ధనలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇంటి నిర్మాణం కోసం రూ. 4 అందజేస్తామని నమ్మపలికారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని నిరుపేద నివాస యోగ్యమైన గృహాలను నిర్మించేందుకు రూ.4 లక్షల బదులు రూ. 5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగాప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. భైరాపట్నం.రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మాలపాటి శరత్ , కార్యవర్గ సభ్యులు పెద్దకూరపాడు నియోజ కవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు , నాయకులు ఎస్.కె నాగుల మేర ఎం బసవయ్య వసంతరావు సిమోన్ ముత్యాలు వెంకట్రావు నాగేంద ఎస్ కే జాన్ బి నూర్జహాన్ ఎస్ కే బాబు బి వసంత ఎస్ కె నాగుల మీరా వెంకటయ్య నరసయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విలువలు - విశ్వసనీయతే ప్రామాణికంగా పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నేత నూనె ఉమా మహేశ్వరరెడ్డి కొనియాడారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ తదితరులతో కలిసి నూనె ఉమామహేశ్వరరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా శివకోటి, పేరుపోగు బాబు, ముదిగొండ అవినాష్, సాయి, మషీర్, గోపి, పవన్, చింటూ, రాజు, అబ్దుల్, సురేంద్ర, రేజేటి నవీన్, దివ్యాంగ విభాగం నేత రాచకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చరణ్‌తేజ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాజకీయాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను త్రికరణ శుద్ధిగా పాటిస్తూ పార్టీ బలోపేతానానికి కృషిచేస్తూ, మరోవైపు కష్టాల్లో ఉన్న వారిని నిస్వార్థంగా ఆదుకునే మానవతావాది మండలనేని చరణ్‌తేజ అని పలువురు ప్రముఖులు కొనియాడారు. నేని చరణ్‌తేజ జన్మదినాన్ని బుధవారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌తో పాటు పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అభిమానులు తెచ్చిన కేక్‌లను కట్ చేసిన చరణ్‌తేజ వేలాది మందిఅభిమానులను సంపాదించుకోవటానికి కారణమైన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

స్టీల్ వ్యాపారి హఠాన్మరణం...

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురానికి చెందిన ప్రముఖ స్టీల్ హోల్ సేల్ వ్యాపారి షేక్ వలీ (45) మంగళవారం రాత్రి మృతి చెందారు. కొద్ది నెలల నుంచి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున ఇంటికి తీసుకువచ్చారు. స్టీల్ దుకాణాల్లో గుమాస్తాగా చేస్తూ కష్టపడి స్వయంకృషితో ఎదిగి అదే స్టీల్ వ్యాపారంలో అతి చిన్న వయసులోనే అడుగు పెట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో హోల్ సేల్ మార్కెట్ ను నడుపుతున్నారు. తన ముగ్గురు కుమార్తెలను డాక్టర్, ఇంజినీరింగ్ విభాగాల్లో చదివిస్తున్నారు. హఠాన్మరణానికి గురి కావడంతో దాచేపల్లి, నారాయణపురం ప్రాంతాల్లో తీరని విషాదం అలుముకుంది. ఆయన మృతదేహాన్ని టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి సందర్శించి నివాళులర్పించారు

15 లోపు బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వాహకులు ఈ నెల 15 లోపు డిస్ప్లే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలని, లేనియెడల బోర్డులను 16వ తేదీ నుంచి తొలగిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఫిబ్రవరి 24న బోర్డ్స్ ఏజెన్సీల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత ఏడాది, గతంలోని బకాయిలు మొత్తం మార్చి 15లోపు చెల్లించాలని తెలిపామని, వారు కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఎక్కువ మంది ఫీజులు చెల్లించలేదని, అటువంటి వారి బోర్డులను 16వ తేదీ నుంచి పూర్తిగా తొలగిస్తామని స్పష్టంచేశారు. వార్డ్ సచివాలయాల వారీగా ఫీజులు చెల్లించిన, చెల్లించని వారి వివరాలతో 15వ తేదీ సాయంత్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించామన్నారు. కనుక బకాయిలు 15వ తేదీలోపు చెల్లించాలని కోరారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

వల్లభనేని వెంకట్రావు

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను కూటమి నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో దారదాసు, ఇట్టా భాస్కర్, కేలి వెంకటేశ్వరావు, అద్దంకి మురళి, గాడి సాంబశివరావు, పోతాబత్తిన శ్రీనివాసరావు, పుష్పాంజలి, బకా లావణ్య, ఒలేటి రాము, రేఖ గణేష్‌రావు, సిహెచ్ భార్గవ్, దేవళ్ల ప్రసాద్. తురక దుర్గారావు నాగరాజు తాడి బోయిన గోపి, గణేష్, చిన్నా దుర్గారావు, షేక్ చాంద్ బాషా, షేక్ ఇలియాజ్, కొల్లూరు లక్ష్మణ, యశోద, కంభం సాయిచంద్, తాడేపల్లి కిరణ్, తాడిబోయిన గోపి, సువర్ణ గంటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

నాడు కోలాహలం.. నేడు కకావికలం

విశాలాంధ్ర - రెంటచింతల : వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గత 14 ఏళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్న ఆ పార్టీ మండల నేతలు, కార్యకర్తలు బుధవారం నాటి 15వ ఆవిర్భావ వేడుకల కార్యక్రమం నిర్వహణ సన్నాహాలకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోకపోవడంతో కార్యక్రమ నిర్వహణ జరగక ఎక్కడా వైసీపీ జెండా ఎగరకపోవడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు , అభిమానుల్లో నిస్తేజం చోటు చేసుకుంది. నాడు తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పలు పార్టీ కార్యక్రమాలు స్వేచ్ఛగా నిర్వహించారు. అయితే తెదేపా అధికారం కోల్పోయి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెదేపా పార్టీ నేతలు, కార్యకర్తలు మండలంలో ఎటువంటి పార్టీ కార్యక్రమాలు చేపట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. గత 5 ఏళ్లుగా స్థానిక మెయి న్ రోడ్డు పక్కన ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎంతో ఆర్భాటంగా, అట్టహా సంగా పార్టీ కార్యక్రమాలను కోలాహలంగా నిర్వహించిన వైసీపీ నేతలు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ రోజు బుధవారం నాడు కకావికలమై కార్యక్రమ నిర్వహణ చేపట్టలేని నిస్సహాయ స్థితికి గురయ్యారు. ఇదిలా ఉండగా కార్యక్రమ నిర్వహణలో పాల్గొని కార్యకర్తలని ఉత్సాహపరుద్దామని మాచర్ల నుంచి బయలు దేరిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడైన పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని అనుమతి లేని కార్యక్రమంలో పాల్గొన వద్దని సూచిస్తూ పోలీసులు ఆయనను రెంటచింతల బైపాస్ నుంచే వెళ్లిపొమ్మనడంతో ఆయన రెంటచింతలకు రాని పరిస్థితితో స్థానిక నేతలు, కార్యకర్తలు పూర్తిగా డీలా పడ్డారు. కాగా వైకాపా నేతలు వైఎస్ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వ హించలేని దుస్థితికి స్వయంకృతాపరాధమని కొందరు భావిస్తుండగా మరి కొందరు కర్మ ఫలితంగా పేర్కొంటున్నారు. అధికారంలో ఉండి అత్యుత్సాహంతో పేట్రేగి చెలరేగే పార్టీ శ్రేణులకు ఇలాంటి దీన పరిస్థితులే ఎదురవుతాయన్నది ఏ పార్టీలకైన వర్తిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.

ప్లాస్టిక్ కవర్లు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర- మాచర్ల : ఈ నెల 13 నుండి నిషేధి త ప్లాస్టిక్ కవర్లపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఉన్నట్టు మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు తెలిపారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ ఎన్విరాన్మెంట్ అధికారులతో కమీషనర్ వేణుబాబు సమీక్ష నిర్వహించారు. ఎన్విరాన్మెంట్ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

షార్‌ను సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫాతిమా విద్యానికేతన్‌కు చెందిన 120 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతరిక్ష కేంద్రం షార్‌ను సందర్శించినట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శాంతమూర్తి తెలిపారు. విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై జ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

కేవల్‌యూను సందర్శించిన

ఆస్ట్రేలియా యూనివర్సిటీ

విశాలాంధ్ర-తాడేపల్లి: ఆస్ట్రేలియాలోని సిడ్నీ పట్టణంలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (యుటిఎస్) ప్రతినిధి డాక్టర్ సెబాస్టియన్ కుంట్జ్ బుధవారం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీని సందర్శించారని విదేశీ సంబంధాల డీన్ డాక్టర్ కిషోర్ బాబు ఒక ప్రకటనలో తెలియ జేశారు. యూనివర్సిటీలో చదువు తున్నవి ద్యార్థులు, పరిశోధన రంగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ల ఆదాన ప్రదానాల విషయమై కేఎల్ యూని వర్సిటీతో ఒప్పందానికి ప్రతిపాదనలపై చర్చల కోసం వారు వచ్చారని డాక్టర్. కిషోర్ బాబు అన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, బ్రాడీపేట 5/9వలైను, డోరు నెం.5-47-9రు కాపురస్తులు లేటు. భరత్ కుమార్ గారి భార్య కాంతా జైన్ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు భర్త అయిన భరత్ కుమార్ గారికి చెందిన గుంటూరు జిల్లా, తాడేపల్లి(మం) మరియు గ్రామము డి.నెం.294రు, నందు చ.గ.200లు స్థలమను ది.24-07-1999న విక్రయదస్తావేజు నెం.3997/1999రుగా యస్.ఆర్.ఓ.మంగళగిరి ద్వారా క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచూ, ఎటువంటి లిఖితపూర్వకమైన ఏర్పాటు చేయకుండగనే మరణించిన దరిమిలా సదరాస్తికి నా క్లయింటు హక్కుదారురాలై అనుభవించుచున్నంతలో ది.05-03-2025న సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.3997/1997 మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకొని గుంటూరు సిటీ, బ్రాడీపేట నందు జిరాక్స్ కొరకు వెళ్ళిన సమయములో సదరు పై తెలిపిన నా క్లయింటు భర్త గారి పేరున గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు పోయినది. సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు కొసం ఆ చుట్టుపక్కల ఎంత వెతికిననూ, విచారించి నను దొరికియుండలేదు. కావున నా క్లయింటు భర్త అయిన భరత్ కుమార్ గారి పేరున ఉన్న దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేయగలరు. అట్లుగాక సదరు దస్తావేజును ఉపయోగించి ఎవరైనా అన్యాక్రాంతము చేసిన నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియచేయుడమైనది.

ఆర్.రాహుల్ కుమార్ జైన్,
అడ్వకేట్, బ్రాడీపేట, గుంటూరు, సెల్: 99662 77858

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ.టి.నెం. 66,68/2024-25, తేది: 12-03-2025

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా షార్ట్ టెండరు పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండరు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు	- 66, 68/2024-25
మొత్తం పనుల సంఖ్య	- 22
అంచనాలు మొత్తం	- 1,36,33,000/-
పని వివరములు	- రోడ్లు, కాలువలు మరియు ఇతర పనులు
టెండరు బిడ్‌లు కనపడు తేది	- 14-03-2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 17-03-2025 సా॥ 03:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 17-03-2025 సా॥ 3:30 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి : నిరు పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో విలేక రుల సమావేశంలో చిన్ని తిరుప తయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా నిరుపేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి నివేశన స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా మంగళగిరి నియోజ కవర్గ పరిధిలో 20 వేల మందికి ఆయా ప్రాంతాలలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారందరికీ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. లబ్ధిదారులందరికి ఇంటిని వేసి స్థలాలను త్వరితగతిన ఇవ్వాలని కోరుతూ ఈ నెల 15వ తేదిన మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర పాలక సంస్థ కమిషనర్‌కు అర్జీలు అందజేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తిరుపతయ్య పిలుపు నిచ్చారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లా డుతూ గత ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తానన్నా ఇంటి స్థలాలను త్వరి తగతిన లబ్ధిదారులకు అందజేయా లని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశా రు. దశాబ్దాలుగా కొండ పోరంబోకు, రైల్వే, అసైన్డ్, చెరువు, ఆయా ప్రాంతాలలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారందరికీ ఇంటి నివేశన పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరో సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా నిరుపేదల నుంచి అర్జీలు స్వీకరించి ఆయా సచివాలయాలలో అందజేసిన ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ రాలేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటి నివాస స్థలం కోసం అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులందరికి త్వరితగతిన నివాసయోగ్యానికి అనువైన ప్రాంతాలలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల హామీని నెరవేర్చండి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని పేదలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీని తక్షణమే నెరవేర్చాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక 54వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ 9వ లైన్ వద్ద సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ రెండవ రోజు అర్జీలు రాసి అనంతరం పెద్ద సంఖ్యలో అర్జీదారులతో ప్రదర్శనగా వెళ్లి స్థానిక 158వ వార్డు సచివాలయ కార్యదర్శికి అర్జీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేద ప్రజలు వేలాది మంది నివసిస్తున్నారని, వారందరికీ నివేసిన స్థలాలు రెండు సెంట్లు కేటాయించి వాటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను త్వరితగతిన కేటాయించాలని కోరారు. గుంటూరు నగరంలోని అన్ని డివిజన్‌లలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరూ ఇళ్ల స్థలాల కోసం అర్జీలు రాయించుకోవాలని, వారి కోసం సీపీఐ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరావు, ఆకిటి అరుణ్ కుమార్, బందారపు మెర్సీ, నూతక్కి మేఘన, బందారపు యశ్వంత్(శశి), జంగాల చైతన్య, విరిగినినేని వెంకటేశ్వరరావు, బొంత శ్రీనివాసరావు, రాహుల్, ప్రతాప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహిళల యువజనోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యు వజనోత్సవాలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఫేస్ పెయింటింగ్, క్లే మోడలింగ్, పోస్టర్ పెయింటింగ్స్, ఫ్యాషన్ షో, టీషర్ట్ డిజైనింగ్ పోటీలు, విచిత్ర వేషధారణ, నృత్య పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ షైనీ పర్యవేక్షించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు డా.పి.హేమలత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మేరి శారద, కల్చరల్ కన్వీనర్ డా.దాసరి విజయలక్ష్మి, కమిటి సభ్యులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : కొన్ని దశాబ్దాలుగా రైల్వే, ఫారెస్ట్ పీడబ్ల్యూడీ, కొండ పోరంబోకు భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, వెనుకబడిన వర్గాలు అందరూ జీవిస్తూ ఉన్నారని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. బుధవారం సాయంత్రం తాడేపల్లి నులకపేటలో నివాసముంటున్న పేద ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, షేక్ కాశీం, షేక్ బాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

నోట్: ఈ వార్తకు యాడఒ ఆబ్లిగేషనం ఉంది. ఫొటోతో ప్రచురించగలరు.

ప్రపంచ వారసత్వ కట్టడంగా లేపాక్షి, గండికోట, అమరావతిని గుర్తించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ వారసత్వ కట్టడంగా లేపాక్షి, గండికోట, అమరావతిని గుర్తించి ప్రత్యేక నిధులు విడుదల చేసి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, అఖిల భారత పంచాయితీ పరిషత్ (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు భారత ప్రభుత్వ పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోని తిలకుమార్గ్‌లో గల కేంద్ర భారత పురావస్తు శాఖ కార్యాలయంలో యదుబీర్ సింగ్ రావత్‌తో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డోసియర్‌ను కేంద్ర ప్రభుత్వానికి త్వరగా పంపాలన్నారు. డోసియర్‌ను 2025, జులైలో జరగబోయే యూనెస్కో వరల్డ్ హెరిటేజ్ కమిటీ ఫైనల్ జాబితాలోకి పంపాలంటే రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి వీలైనంత త్వరగా డోసియర్‌ను కేంద్ర పురావస్తు శాఖ వరల్డ్ హెరిటేజ్‌కు పంపాలని యదుబీర్ సింగ్ రావత్‌ను కోరారు.

కల్పవృక్ష వాహనంపై నరసింహుడు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన బుధవారం ఉదయం స్వామి వారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి పూలమాలతో అలంకరించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభ చార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. కల్ప వృక్ష, పొన్న వాహనాల విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. తొలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో గ్రామోత్సవం నిర్వ హించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధా రణలు, బాణాసంచా పేలుళ్ళు, మేళతాళాలు, కనక తప్పట్లతో అత్యంత వైభవంగా ఉత్సవం నిర్వహించారు. పొన్న వాహనంపై స్వామివారిని దర్శించేందుకు భక్తులు వేలాదిగా హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. కల్పవృక్ష వాహన ఉత్సవానికి గొట్టుముక్కల రమణయ్య, సుగుణ దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు. పొన్నవాహనం ఉత్సవానికి మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం వారు కైంకర్యపరులుగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

కృషి,పట్టుదల విజయానికి సోపానాలు

జైన్ హై స్కూల్ ఫేర్ వెల్ వేడుకల్లో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమయపాలన, క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి మూల స్తంభాలని, పదో తరగతి విద్యార్థులు అత్యద్భు తమైన ఫలితాలు సాధించాలని గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ అన్నారు. గుంటూరులోని జైన్ హై స్కూల్ ఫేర్ వెల్ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్ర మానికి జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహ మ్మద్ మున్ను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ అపారమైన శక్తి ఉందని, దానిని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. జీవిత నిర్మాణానికి, మానవత్వ వికాసానికి, వ్యక్తిత్వ పరిపూర్ణతకు విద్య తోడ్పడుతుందన్నారు. ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా జైన్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో తమ పదవ తరగతి విద్యార్థులు 586 మార్కులు సాధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత మన్ననలు పొందారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం వాటికన్నా ఎక్కువగా మార్కులు సాధించి రికార్డు సృష్టిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి కనకదుర్గ, ఇంకా ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశంలోనే తొలి మొబైల్ టెలి-సర్జికల్ యూనిట్ మంత్ర ఎం ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు: దేశంలో మొట్టమొదటి, ఏకైక దేశీయ సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ - ఎస్ఎస్ఐ మంత్ర తయారీదారు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్, గుర్గావ్‌లోని లీలాలో రెండో గ్లోబల్ ఎస్ఎస్ఐ మల్టీ-స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ కాన్ఫరెన్స్ (ఎస్ఎంఆర్ఎస్‌సీ) 2025ను నిర్వహించింది. రోబోటిక్ శస్త్రచికిత్సల పరివర్తన సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఒకే వేదికపై సమావేశమైన 1200 మందికిపైగా ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణులు రెండు రోజుల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ఎంఆర్ఎస్‌సీ 2025 లో అద్భుతమైన ప్రకటన, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఎస్ఎస్ఐ మంత్ర టెలి-సింక్ మొబైల్ యూనిట్-'ఎస్ఎస్ఐ మంత్ర ఎం'ను ఆవిష్కరించారు. ఇది భారతదేశంలో రోబోటిక్ శస్త్రచికిత్స, టెలిమెడిసిన్ రంగాలను మార్చడానికి మొట్టమొదటి ఆవిష్కరణ అని ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ తెలిపారు.

ఐక్యూ నియో 10ఆర్ స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు: అధిక-పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ మంగళవారంనాడు తన తాజా పవర్‌హౌస్ ఐక్యూ నియో 10ఆర్ లాంచ్‌ను ప్రకటించింది. కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్‌చేస్తూ, ఐక్యూ నియో 10ఆర్ కళాశాల విద్యార్థులు, టెక్ ఔత్సాహి కులు, యువ గేమర్ల కోసం రూపొందించబడిరది. స్మార్ట్‌ఫోన్ సరికొత్త స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్3 మొబైల్ ప్లాట్‌ఫారమ్, అల్ట్రా-స్మూత్ సూటబుల్ 90ఎఫ్‌బీఎస్, గేమింగ్ కోసం 144హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్, సెగ్మెంట్ సన్నని 6400ఎంఏహెచ్ బ్యాటరీతో సహా అత్యాధునిక ఫీచర్లను కలిగిఉంది. ఐక్యూ నియో 10ఆర్ ధర 8+128జీబీ వేరియంట్‌కు రూ.26,999, 8+128జీబీ వేరియంట్ కోసం రూ.28,999, 8+30జీబీ రూ. 28,999. ఇది రెండు రంగులలో ర్యాగింగ్ బ్లూ, మూన్‌నైట్ టైటానియంలలో అందుబాటులో ఉంటుంది. ఐక్యూ నియో 10ఆర్ ఇప్పుడు ప్రీ-బుకింగ్స్ అందుబాటులోఉంది. ఐక్యూ ఇ-స్టోర్, అమెజా న్.ఇన్‌లో మార్చి 19 నుండి మధ్యాహ్నం 12 గంటలకు విక్రయించబడుతుంది.

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - దాచేపల్లి : నరసరావుపేట లోని డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వ ర్యంలో బుధవారం తంగెడలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

వండర్ ల్యాబ్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన జాన్సన్స్ బేబీ

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట): అగ్రగామి బేబీ కేర్ బ్రాండ్ అయిన జాన్సన్స్ బేబీ, వండర్ ల్యాబ్స్ పేరిట మెగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటరాక్టివ్, అనుభవపూర్వక కార్యక్రమంలో 2,000 మంది పైగా మాతృమూర్తులు (ఇన్-పర్సన్, వర్చువల్గా), నిపుణులు, దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ %డ% నియోనేటాలజిస్ట్ డాక్టర్ సగుల్ రామానుజ ముగునాథన్, బసవేశ్వర్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ శాలిని లాంటి ఇన్-హౌస్ బైటి నిపుణులను మాతృమూర్తులు సంప్రదించేందుకు ఇందులో అవకాశం లభించిందన్నారు. అలాగే ఇండియన్ అకాడెమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) నిర్దేశించిన చర్మసంరక్షణ మార్గదర్శకాలను వివరించారు. తరతరాలుగా పేరెంట్స్/తల్లులకు విశ్వసనీయమైన ఎంపికగా జాన్సన్స్ బేబీ నిలుస్తుండటం వెనుక కారణాల గురించి మాతృమూర్తులు సవివరంగా తెలుసుకునేందుకు మా విశిష్టమైన వండర్ ల్యాబ్స్ కార్యక్రమం నిర్వహించామని కెన్వ్యూ బిజినెస్ యూనిట్ హెడ్ %-% ఎసెన్షియల్ హెల్త్ %డ% స్కిన్ హెల్త్ %డ% మార్కెటింగ్ వీపీ మనోజ్ గాడ్గిల్ తెలిపారు. తమ శిశువుల గురించి సరైన ఎంపికలు చేసుకోవడంలో తోడ్పడేందుకు జాన్సన్ వండర్ ల్యాబ్స్ నిర్వహించిందని కెన్వ్యూఆర్ %డ% డీ డైరెక్టర్ (రీజనల్ హెడ్-బేబీ %డ% ఉమెన్స్ హెల్త్) డాక్టర్ దిలీప్ త్రిపాఠి తెలిపారు.

పరిశోధనలతో విస్తృత అవకాశాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నానో పరికరాల రూపకల్పన పరిశోధన రంగాలలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని మణిపాల్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భావనారి మల్లికార్జున్ అన్నారు. కేబీఎన్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం "ఎక్స్పాండింగ్ అకాడమిక్ అరిజన్స్ ఫర్ సఫిస్టికేటెడ్ టెక్నాలజీస్" అనే అంశం మీద ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లికార్జున్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగంలో అత్యున్నత పరిశోధనలు, నవీన పరికరాల రూపకల్పన రంగాలలో శాస్త్రవేత్తల కొరత తీవ్రంగా ఉన్నదని, విద్యార్థులు ఈ విషయాల మీద దృష్టి సారిస్తే చక్కటి భవిష్యత్తు పొందవచ్చు అన్నారు. దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పరిశోధనలకు ఉన్న అవకాశాలు, వాటిల్లో చేరేందుకు అనుసరించాల్సిన విధానాల గురించి ఆయన వివరణాత్మకంగా ప్రసంగించారు. రసాయన శాస్త్ర అనువర్తనాలు విషయంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ క్యాన్సర్ తో సహా పలు దీర్ఘకాలిక వ్యాధుల నివారణలో అవసరమైన శస్త్ర చికిత్స పరికరాలు, ఔషధాల రూపకల్పనలో నానో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించి వివిధ పరికరాల రూపకల్పన, తయారీ, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన యంత్రాల రూపకల్పనలోనూ నానో టెక్నాలజీ ఉపయోగిస్తున్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఓ శైలజ, అధ్యాపకులు డాక్టర్ కే కిరణ్ కుమార్, కే పి టి విజయ్ భాస్కర్, కె స్వాతి, ఎల్ మౌనిక పాల్గొన్నారు.

యూత్4జాబ్స్‌తో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో పేదరికం లేని జీవితం కోసం దివ్యాంగులైన యువతకు సహాయం చేయడంపై దృష్టి సారించిన యూత్4జాబ్స్ ఫౌండేషన్‌తో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం కుదుర్చుకుంది. దివ్యాంగులైన మహిళా విక్రేతలకు మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం. అమెజాన్ డాట్ ఇన్ ని ఉపయోగించి వారి వ్యాపారాన్ని ఆన్‌లైన్‌లో పెంచుకోవడానికి ఇది తోడ్పడుతుంది. అమెజాన్ సహేలి కార్యక్రమం ద్వారా, ఇది ప్రతిభావంతులైన, దివ్యాంగులైన మహిళలకు విస్తృత మార్కెట్ అవకాశాల మధ్య వున్న అంతరాన్ని తగ్గిస్తుంది. తద్వారా వారు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో తమ వ్యాపారాన్ని పెంచుకోవచ్చు.

శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని విజయవాడ రూరల్ మండలం నున్నలో 123 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు, కల్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి పీఠాధిపతి మునీంద్ర మహరాజ్ ఆధ్వర్యంలో మూడు రోజుల వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలతాదేవి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు శివాచార్య డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, రక్షాబంధన, దీక్షల స్వీకరణ, అఖండ స్థాపన, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం సాయంత్రం యాగశాలలో అర్చకులు వివిధ పూజల్లో నిమగ్నమయ్యారు. యాగశాలలోకి రాగానే వాస్తు హోమం, వాస్తు పూజ, అంకురార్పణ, కైలాస మండపారాధన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి హేమలతాదేవి మాట్లాడుతూ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు, కల్యాణ మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 13న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి దివ్య కల్యాణ మహోత్సవం, రాయబారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. మార్చి 14న గ్రామంలో రథోత్సవం ఘనంగా జరుగుతుందని ఆమె ప్రకటించారు. ఈ రోజు కూడా ధ్వజ ఆరోహణ, దీపోత్సవం, ద్వాదశ ప్రదక్షిణ, ఏకాంత సేవ, హారతి ఉంటాయని ఆమె వివరించారు.

మూడోసారి విజయవంతంగా కిడ్నీ మార్పిడి

- మహిళకు మూడుసార్లు కిడ్నీ దానం చేసి ఆదర్శంగా నిలిచిన కుటుంబసభ్యులు
- సంక్లిష్టతలను అధిగమించి విజయవంతంగా చికిత్స పూర్తి చేసిన ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి. శరత్ బాబు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరంలోని శరత్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ఒకే మహిళకు మూడోసారి కిడ్నీ మార్పిడి అవసరం కాగా.. ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి. శరత్ బాబు నేతృత్వంలోని వైద్య నిపుణులు అన్ని సంక్లిష్టతలను అధిగమించి కిడ్నీ మార్పిడి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. అత్యంత అరుదైన ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సూర్యారావుపేటలోని శరత్స్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ జి. శరత్ బాబు మాట్లాడుతూ.. "నందిగామ ప్రాంతానికి చెందిన 30 ఏళ్ల వయసు మహిళకు ఇటీవల కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించాం. గతంలో ఈ మహిళకు రెండు పర్యాయాలు కిడ్నీ మార్పిడి జరిగింది. మరోసారి కిడ్నీ విఫలం కావడంతో ట్రాన్స్ప్లాంటేషన్ అవసరమైంది. పేషెంటుకు మూడుసార్లు కూడా ఆమె కుటుంబసభ్యులే కిడ్నీలు దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. మొదటిసారి తల్లి, రెండోసారి భర్త కిడ్నీ దానం చేయగా.. ఇపుడు పేషెంట్ తండ్రి కిడ్నీ దానం చేసి తన కుమార్తెకు పునర్జీవితాన్ని ప్రసాదించారు" అని అన్నారు. ఒకే వ్యక్తికి మూడోసారి కిడ్నీ మార్పిడి చేయడం అత్యంత అరుదైనదిగా చెప్పుకోవచ్చు. శరత్స్ ఇన్స్టిట్యూట్ నందు ఇప్పటి వరకు అనేక కిడ్నీ మార్పిడి చికిత్సలను విజయవంతంగా నిర్వహించాం. అత్యాధునిక 24%ఇ%7 హీమో డయాలసిస్ యూనిట్ ద్వారా నెలకు 2000 డయాలసిస్ చికిత్సలు నిర్వహిస్తున్నాం. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా డయాలసిస్ సేవలు, కిడ్నీ మార్పిడి చికిత్సలు అందిస్తున్నాం. కిడ్నీ మార్పిడి చికిత్స అనంతరం కోలుకుంటున్న పేషెంటును ఈరోజు డిశ్చార్జి చేస్తున్నాం" అని డాక్టర్ జి. శరత్ బాబు వివరించారు. కిడ్నీ మార్పిడి చికిత్స చేయించుకుని కోలుకున్న పేషెంట్ మాట్లాడుతూ.. తనకు కిడ్నీలను దానమిచ్చిన తన కుటుంబసభ్యులకు, కిడ్నీ మార్పిడి చేసి తన ప్రాణాలను నిలబెట్టిన డాక్టర్ శరత్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మూడోసారి కిడ్నీ మార్పిడి చేయించుకుంటున్న తనకు డాక్టర్ శరత్ బాబు అద్భుత వైద్యం అందించడమే కాకుండా, అవసరమైన మనోధైర్యాన్ని కూడా ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో శరత్స్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ జి. వెంకట్రావు, డాక్టర్ జి. ప్రశాంతి, డాక్టర్ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ బుక్5 సిరీస్ పీసీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ తాజా ఏఐ పవర్డ్ పీసీ శ్రేణి గెలాక్సీ బుక్ 5 ప్రో, గెలాక్సీ బుక్ 5 ప్రో 360, గెలాక్సీ బుక్ 5 360లను విడుదల చేసింది. కొత్త శ్రేణి ఏఐ పీసీలు గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని మైక్రోసాఫ్ట్ యొక్క కో పైలట్ ప్లస్ పీసీ అనుభవంతో మిళితం చేస్తాయి. ఇది సజావుగా ఉత్పాదకత, సృజనాత్మకత, తెలివైన వర్క్‌ఫ్లోలను నిర్ధారిస్తుంది. ఇంటెల్ కోర్ అల్ట్రాతో తీర్చిదిద్దిన గెలాక్సీ బుక్5 సిరీస్ రూ. 114990 నుండి ప్రారంభమవుతుంది. ఏఐ సెలెక్ట్, ఫోటో రీమాస్టర్ వంటి గెలాక్సీ ఏఐ ఫీచర్లతో, శక్తివంతమైన ఎన్పీయూల ఇంటెల్ కోర్ అల్ట్రా సిరీస్ 2 ప్రాసెసర్‌లతో శక్తివంతం అయింది. సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్‌తో 25 గంటల వరకు బ్యాటరీ లైఫ్‌తో వస్తుంది.

దేశంలోనే తొలి మొబైల్ టెలి-సర్జికల్ యూనిట్ మంత్ర ఎం ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయవాడ: దేశంలో మొట్టమొదటి, ఏకైక దేశీయ సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ - ఎస్ఎస్ఐ మంత్ర తయారీదారు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్, గుర్గావ్‌లోని లీలాలో రెండో గ్లోబల్ ఎస్ఎస్ఐ మల్టీ-స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ కాన్ఫరెన్స్ (ఎస్ఎంఆర్ఎస్సీ) 2025ను నిర్వహించింది. రోబోటిక్ శస్త్రచికిత్సల పరివర్తన సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఒకే వేదికపై సమావేశమైన 1200 మందికిపైగా ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణులు రెండు రోజుల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ఎంఆర్ఎస్సీ 2025 లో అద్భుతమైన ప్రకటన, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఎస్ఎస్ఐ మంత్ర టెలి-సింక్ మొబైల్ యూనిట్-'ఎస్ఎస్ఐ మంత్ర ఎం'ను ఆవిష్కరించారు. ఇది భారతదేశంలో రోబోటిక్ శస్త్రచికిత్స, టెలిమెడిసిన్ రంగాలను మార్చడానికి మొట్టమొదటి ఆవిష్కరణ అని ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ తెలిపారు.

ఐక్యూ నియో 10ఆర్ స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణ

విజయవాడ: అధిక-పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ మంగళవారంనాడు తన తాజా పవర్‌హౌస్ ఐక్యూ నియో 10ఆర్ లాంచ్‌ను ప్రకటించింది. కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్‌చేస్తూ, ఐక్యూ నియో 10ఆర్ కళాశాల విద్యార్థులు, టెక్ ఔత్సాహికులు, యువ గేమర్ల కోసం రూపొందించబడిరది. స్మార్ట్‌ఫోన్ సరికొత్త స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్3 మొబైల్ ప్లాట్‌ఫారమ్, అల్ట్రా-స్మూత్ సూటబుల్ 90ఎఫ్‌పీఎస్, గేమింగ్ కోసం 144హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్, సెగ్మెంట్ సన్ననిి 6400ఎంఏహెచ్ బ్యాటరీతో సహ అత్యాధునిక ఫీచర్లను కలిగిఉంది. ఐక్యూ నియో 10ఆర్ ధర 8%+%128జీబీ వేరియంట్‌కు రూ.26,999, 8%+%128జీబీ వేరియంట్ కోసం రూ.28,999, 8%+%30జీబీ రూ.28,999. ఇది రెండు రంగులలో ర్యాగింగ్ బ్లూ, మూన్‌లైట్ టైటానియంలలో అందుబాటులో ఉంటుంది. ఐక్యూ నియో 10ఆర్ ఇప్పుడు ప్రీ-బుకింగ్స్ అందుబాటులోఉంది. ఐక్యూ ఇ-స్టోర్, అమెజాన్.ఇన్‌లో మార్చి 19 నుండి మధ్యాహ్నం 12 గంటలకు విక్రయించబడుతుంది.